

రాజులు ఏలూరులో వుంటోందన్న మాట విన్నప్పటి నుండి నా మనసు అటేలాగుతోంది. ఇన్నేళ్ళ తరువాత జీవితంలో ఇంత లోతుకు కూరుకు పోయాక ఇంకా మనసుకింత ఆరాటం –ఆ జ్ఞాపకాలింత పచ్చగా ఇంకా పచ్చిగా నాకే ఆశ్చర్యంగా వుంది. ఎలాగైనా ఈ వారంలో వెళ్ళాలని గట్టిగా నిశ్చయించుకున్నాను.

ఇంటికి వెళ్ళేసరికి మణి విసురుగా ఓ పోస్ట్‌కార్డు నా చేతిలో పెట్టింది. ఆ విసురు చూసి అది అత్తయ్య ఉత్తరమే అనుకున్నాను. వాళ్ళ చెల్లెలుగాని, స్నేహితురాలుగాని వ్రాస్తే మణి వాలకం మరోలా వుంటుంది. ముసిముసి నవ్వులతో ముందూ వెనక అలంకారాలతో ఒక్కో విషయమూ చెప్పి తరువాత ఉత్తరం అందిస్తుంది. అత్తయ్య దగ్గర్నుంచి టెలిగ్రాం లాంటి ఉత్తరం



# ఆమె

డి. సుజాతాదేవి


నమస్తే!
మీతో రెండే రెండు మాటలు
చెప్పాలి... ఏమిటని కదూ
మీరు అడగబోతున్నారు
...అదే చెప్తాను. ఆ రెండు
మాటలూ విని అప్పుడు
పేజీ తిప్పండేం-మీరూ
మధ్యతరగతి మనుషులే
కదూ-ఆహా.....మీ మంద
హాసమే చెబుతోంది. అవు
నని.... అయితే నేను చెప్పే
ఈ విషయం మీకు మరీ
మరీ ముఖ్యమైంది.
ఇక పేజీ తిప్పండి!



రావడమూ, పేమ్నుంచున్నపాటున బయల్దేరి వెళ్ళడమూ అలవాటుగా జరుగుతున్నదే. తీరా వెళ్ళాక విషయమేమీ వుండదు. వడ్ల గింజలో బియ్యపు గింజ. అలా అని ఊరుకుందామంటే బొత్తిగా పీపానికి విరిగిపోయే మనిషి. ఉన్న కాస్త ఉల్లాగా ఎవడి చేతిలో పెట్టే హరీ మంటుందో అన్న అనుమానం. అనుమానించక్కర్లే ఆవిడంతటి మనిషే మ. అయినా అదొక్కటే కారణం కాదు. అన్న కొడుకునైనా కన్న కొడుకులా చూసింది. తల్లి లేని నన్ను తల్లి కంటె మిన్నగా పెంచింది. ఆస్తిపరుడైన ఆడపిల్లల తండ్రికి పెద్దల్లుణ్ణి చేసింది. ఆవిడకు నేనేమైనా చేయాల్సిన అవసరం ఇంకా రాలేదు. ఇదిగో ఇలా ఎక్కడి పనులక్కడ పెట్టి పిలిచినప్పుడల్లా పరుగెత్తి పోవడం లేదా, ఆవిడ కోపం కాకపోతే అడుగు తీసి బైటకు పెట్టే ఖాళీ వుంటుందా నాకు.

అని, సిగ్గు లేకపోతేసరి చెట్టంత పిల్లల్ని ఎదురుగా పెట్టుకుని ఆవిడ ముందు చెవులు పట్టుకుని గుంజీళ్ళు తీయడానికి.

అని మా ఆవిడ అన్నం పెడుతూ సణుక్కుంటోంది. ఎప్పటిలాగే నాకూ అప్పుడప్పుడూ అలాగే అనిపిస్తుంది. ఇంకా ఎన్నేళ్ళు ఈవిడ దాష్టీకం నా మీద ఇంత వాణ్ణయాక అని. కాని చిన్నప్పుడు ఆవిడ సామర్థ్యం నా నిస్సహాయత. ఇప్పుడామె నిస్సహాయత నా ప్రయోజకత్వం. నా చిన్నతనం వలన ఆవిడ మీద ఆధారపడ్డాను. ఇప్పుడు ఆమె పెద్దతనంలో నేనాదుకోవాలి. అన్నింటికీ మించి ఆమెకు నాపై వున్న ప్రేమ. ఆవిడ ముందు తల వంచేట్టు చేస్తున్నాయి. ఆవిడకున్న కొద్దిపాటి ఆస్తి కోసం ఆవిడ చుట్టూ తిరుగుతున్నానని మా బంధువర్గమంతా అనుకుంటారని నాకు తెలుసు. అత్తయ్య పెద్దాస్పిటల్లో జాయినైనట్టు వ్రాసింది. ఏం జబ్బో




పెద్ద పిల్లకు ఆవిడ పేరు పెట్టుకున్నానన్న ఆనందంతో అయిదెకరాలు రాసిచ్చింది. ఏదోలా మా చెల్లెలికి నచ్చజెప్పి దాని కొడుకుని ఇల్లరికం తెచ్చుకోవాలి. ఆస్తి అవతలకు పోదు వ్యాపారం అభివృద్ధి చేసుకోవడానికి నమ్మకంగా మనిషీ దొరుకుతాడు. అది కూడా అత్తయ్యతోనే అడిగించాలి. ఒక్కడే కొడుకు ఏమంటుందో. అయినా దాని పిచ్చిగాని ఎవరి రెక్కలని నమ్ముకుని వాళ్ళెగిరిపోవలసిందే కాని తల్లీ తండ్రీ కనిపెట్టుకుని పిల్లలుంటారా?

సరే ఏమయినా వెంటనే ఏలూరు వెళ్ళడమే మంచిది. అన్నింటికన్నా రాజులుని చూడాలని ఆరాటం నన్ను నిలవనీయడం లేదు.

"సరే త్వరగా వడ్డించెయ్. సాయంత్రానికైనా చేరుకోపోతే ఊరుకోదు" అన్నాను.

"విగారే ఆవిణ్ణలా నెత్తికెక్కించుకుంది. ఇంకనైనా దింపండి. చిన్నప్పుడు చిన్నా, పెద్దప్పుడు పెద్దా వివరం లేదు.

"అంత అవసరమైతే ఫోన్ చేయండి" అంది మణి. అవసరం అంటె అత్తయ్య అవసాన దశని మణి ఉద్దేశ్యం. ఆవిడకున్నదేదో నాకేనని అందరికీ తెలుసు. కాని ఆ ముక్క కాస్త కాగితం మీద వ్రాసి ఓ సంతకం పడేయలేదని మా మణికోపం. ఆ కోపం మా అత్తయ్య ముందు బయట పెట్టలేక నన్ను కరుస్తూ వుంటుంది. మా మణి రావాల్సిన ఆ అవసరం రాకూడదని కోరుకుంటూ కారెక్కాను.

హాస్పిటల్లో ఉన్న అత్తయ్య ముఖం చూడగానే ఆమె బానే వుందిలే అని మనసుక్కాస్త నెమ్మది, అలా కంగారు పెట్టి పిలిచినందుకు కోపం కూడా వచ్చాయి. ఎప్పటిలాగానే వచ్చావా! రా. అందామె నెమ్మదిగా. "నేను చెప్పలేదూ! రాకుండా వుండడు" అంది. పక్కనున్న రమణమ్మ పిన్నితో. ఆవిడ. ఆ మాట చెప్పుకోవడంలోని సంతృప్తి

గర్వమూ నన్ను శాంతింప చేశాయి.

ఏమిటో "పిచ్చి ప్రేమ, పిచ్చి లోకం" అనుకున్నా నేను కూడా తృప్తిగా, గర్వంగా.

ఇంతలో ఆమెను చూడడానికి మా ఊరి నుండి దగ్గర దూరపు బంధువులు పది మంది వచ్చారు. గది కిక్కిరిసి పోయింది. ఇప్పుడేమైందని ఈ తంబంతా వచ్చిపడినట్లని నాకు విసుగనిపించింది. మా అత్తయ్య మాత్రం రాని వాళ్ళ పేర్లు వరుసగా చెప్పి వాళ్ళెంత విశ్వాసహీనులో ఏకరువు పెడు తోంది. మాటల మధ్య రాజులు పేరు వినరావ డంతో చెవులు రిక్కించాను. నా మనసు తెలీని ఉద్వేగంతో ఊగిపోయింది.

"అవును పెద్దమ్మా రాజులిప్పుడే ఊళ్ళోనే వుంది" అన్నారెవరో.

"వుంటే వుండనీ అదెక్కడుంటే ఎవడిక్కా వాలి" అంది అత్తయ్య విరసనగా.

రాజులని అత్తయ్య చిన్నప్పుడు చాలా ప్రేమగా చూసేది. ఆడపిల్లంటే అలా వుండాలి అని చాలా సందర్భాల్లో మెచ్చుకునేది కూడా. కానీ ఇప్పుడా ప్రేమ, అభిమానం లేదు. మాట మీద మాటగా వాళ్ళంతా రాజులు గురించే చెప్పుకుంటున్నారు. అప్పుడప్పుడు ఆ నోట ఈ నోట నేను వింటున్న విషయాలే అన్నీ. అతనొక జల్సా రాయుడు. బంధుప్రీతి ఎక్కువ. అందర్నీ నమ్ముతాడు. అడి గితే కాదనడు. లక్షలు పోసి కాంట్రాక్టులు తెచ్చుకుని అయిన వాళ్ళందరికీ తలో పని చూపిస్తే పైసా పెట్టుబడి పెట్టని వాళ్ళంతా మేడలు కట్టుకు న్నారు. వీళ్ళకు మట్టే మిగిల్చారు. పచ్చని చెట్టు మోడుమారి పోయినట్లయింది సంసారం. కళ్యాణ ప్రతిమలాంటి పిల్ల కళ్ళ ఊపిరితో మిగిలింది.

"తిక్క వదిలింది. అదే మా కాంతుణ్ణే చేసుకుంటె ఒక వెలుగు వెలిగేది కదూ. అయినా నాసటి గీత నడిపిస్తుందమ్మా మనుషుల్ని"

పెద్ద గొంతుతో చెబుతోంది. కాదు అరుస్తోంది అత్తయ్య.

ఆవిడకు అనారోగ్యం. మేం చూడడానికి రావడం అనుకుంటె నవ్వొచ్చింది నాకు. ఆ గొడ వకు దూరంగా కారిడార్ చివరకు నడిచి మెట్లు దిగి, మూల తిరిగి, వాకిలి దాటి ఎడమ వైపు చెట్టు కింద రాతిమీద కూర్చున్నా. హాస్పిటల్ ఎదురుగా వున్న థెరిసా కాలేజి అప్పుడే వదిలినట్లున్నారు. ఆడపిల్లలు గుంపులు గుంపులుగా జట్లు జట్లుగా వెళ్తున్నారు. ఏమిటో వాళ్ళ హుషారు భూమా ఆకాశం పట్టనట్టుంటుంది. అక్కడో ఎర్రంచు పసుపు పరికిణీ అమ్మాయి దారంతా నవ్వులు విరజి మ్ముతూ నిలబడింది. ఆ అమ్మాయిని చూస్తుంటే మళ్ళా రాజులు గుర్తొస్తోంది. రాజులు ఎప్పుడు జ్ఞాపకం వచ్చినా "ఏమిటే... నేనా? కాంతుణ్ణే పెళ్ళి చేసుకోడమా? అయ్యో" అని తెరలు తెరలుగా నవ్వుతూ కనిపిస్తుంది. ఆ రోజు తను నిర్ఘాంతపోయి ఏం? ఏం? ఎందుకని! నాకేం తక్కువ? అన్న ప్రశ్నలు కళ్ళనిండా నింపుకుని చూస్తుంటే. ఎర్రంచు పసుపు పరికిణీ, పసుపు జాకెట్టు ఎర్ర పూల ఓణీ వేసుకుని నవ్వుకుంటూ వెళ్ళిపోయింది. మెరుపుల కళ్ళూ, ఎప్పుడూ నవ్వుతూ వుండడంవలన మాటలకన్నా ఆ ... ఆహాం! ఉహుం! అంటూ తల ఊపుతుంటె చెంపల్ని తాకే ఎర్రరాళ్ళ బుట్టలు అవే ... కనబడు తుంటాయి. చూడాలి. అసలు నన్నెందుకు చేసుకో నందో అడిగితే బావుండను. కాని ఇష్టపడదగను. పిల్లల్లేని అత్తయ్య మేనల్లుడినైన నాకు మరిది కూతు రైన రాజులినిచ్చి చేసి మా నీడన వుండాలని ముచ్చట పడింది. ఎవరికీ ఏ అభ్యంతరం లేదు. రాజులుకి తప్ప. 'మా కాంతుడికన్నా బుద్ధిమంతుడు దాని కెక్కడ దొరుకుతాడు. వీణ్ణే కాదని ఏం సుఖపడు తుందో చూస్తా అని శాపనార్థాలు పెట్టేది.

సాయంత్రం కావడంతో

హాస్పిటల్ చుట్టూ సందడి ఎక్కువైంది. రోగు లను చూడడానికి వచ్చే వాళ్ళు వెళ్ళే వాళ్ళు. మా వాళ్ళంతా వెళ్ళడం చూసి లోపలకు వెళ్ళాను.

'అబ్బాయ్. ఇంక నేనిక్కడుండలేమురా. మా ఇంటికి తీసుకు పో'' అంది.

ఉలిక్కిపడ్డాను ఆవిడ నిర్ణయానికి. మణి ఏమంటుందో? అత్తయ్య నా ముఖం పరిశీలించి చూస్తుండడంతో తడబడ్డాను. అలాగే అనబోయి 'ఒకసారి మణితో చెప్పి' అన్నాను ఓ గుటక వేసి. ఇద్దరం వస్తాం నువ్వు డిశ్చార్జి అయాక అన్నాను. ముఖం చావి కేవలం మాటలు వినడమే కాదు. ముఖాన్ని చదవగలదు అత్తయ్య. వేదాంతిలా ఓ నవ్వు నవ్వింది. ఏదో ఆలోచనలో పడినట్టు కాసేపు మౌనంగా వుంది. ఆవిడలా మౌనంగా వుంటే కొంత ప్రశాంతంగా వుంటుంది. కాని ఆలోచించి ఆలోచించి తుఫానులా విరుచుకుపడుతుందని భయంగానూ వుంటుంది.

"ఒరే కాంతుడూ నువ్వోసారెళ్ళి రాజుల్ని చూసిరా' అంది హఠాత్తుగా

'ఉక్కిరిబిక్కిరవుతూ' అలాగే వాళ్ళిల్లు? అన్నాను సందేహంగా.

"ఏడు కాలవల దగ్గరట. రమణమ్మకు తెలు సులే. ఏమిటోరా, అమ్మవారి గుళ్ళో హారతిలా వెలిగిన పిల్ల. పొట్ట చేత పట్టుకుని పరాయి పంచ చేరింది అంది దిగులుగా. నా ప్రశ్నలు మింగి నిలబడ్డాను. "నేనిక్కడున్నానని చెప్పు. రేపే పొటికి వచ్చి చారిపోతుంది. చూడు" అంది. నచ్చినంత ఆనందంగా సరే' అన్నాన్నేను చెప్పలు నేను

## • ఉభయ చరం •

పోగొట్టుకున్నదేదో తెలీని దుఃఖమే
ఎవర్నెవరూ పట్టించుకోని 'బావుర్లా'పై
నిలకళ్ళీ కుక్కపిల్లల్నీ చూసి అసూయపడేలా
చేస్తుంది
మనిషనే ఇంధనమంతా చివరికిలా
స్వయం దగ్ధమైపోడం బాధే కాదు నేరం కూడ
దూరాన్ని కొలిచే మైలురాళ్లకు బదులు
మనుషుల ముఖాలే కనిపిస్తున్నాయిక్కడ
జ్వరాన్ని చూసినట్టో
వరదల నీటిమట్టాన్ని చూసినట్టో
ఈ చిన్న కొలమానం లేదు మన దగ్గర
ఎన్నేళ్లొచ్చాయనేది ప్రశ్న కాక
యిన్ని దిగుళ్ళొచ్చాయనేది వాస్తవమై
వ్యవస్థీకృత లోపమనే చింత
స్వయంకృతాపరాధం కొంత
ఎవరో విసిరిన గులకరాళ్లమయి
బుదుంగున గదుల్లో మునిగిపోతాం
గదులంటే గోడలనే కదా
కిటికీల అవసరం కూడా లేదు
రోజుకింతా అని పీల్చే చావుగాలి కోసం
తూములైనా, ఉత్తరాలు పట్టే తలుపు
సందులైనా చాలు
నీ తమ్ముళ్ళో, వాళ్ల బావమరుదులో అక్కడ
యాసిడ్ బల్బ్‌గానో, ట్రాన్సిస్టర్ బాంబ్‌గానో
వెలరేగి
దేశంలో కలపంతా
శవపేటికల కర్మాగారంగా మారుస్తారు.

• కొండేపూడి నిర్మల •

కుంటూ. 'కాస్త ముఖం కడుక్కుని ఫ్లాస్కులో గుక్కెడు కాఫీ వుంది తాగివెళ్ళు పిచ్చి సన్నాసి'' ఆపేక్షగా మందలించింది అత్తయ్య. అక్షరాలా అలాగే చేసి బయల్దేరాం.

టాపులేని రిక్షాలో కూర్చుని ఏలూరులో తిరగడం నాకు చాలా ఇష్టం. ఎదురైన ప్రతి ముఖంలోనూ ఎరిగున్న పోలికేమైనా వుందేమో వెతుక్కోవాలనిపిస్తుంది. మణి పక్కనుంటే సాగనీయదు. అందుకే ఏలూరొస్తే మణిని తీసుకు రావడం నాకిష్టముండదు. ఏడు కాలవల దగ్గర రిక్షా దిగాము. ఇక్కడే ఇక్కడే అని ఓ ఇరుకు సందులోకి తీసుకెళ్ళింది. ఆ పరిసరాలు చూస్తుంటే రాజులు జీవితం ఏ పరిస్థితిలో వుందో అర్థమైంది నాకు.

నేనూ, నా బట్టలూ కాస్త ఖరీదుగానే కనిపిస్తున్నా, నన్ను చూసి చిన్న బుచ్చుకోదు గదా అనిపించింది. అయినా వాళ్ళ దశ బాగా వున్నప్పుడు ఒక్కసారైనా రావాలనిపించలేదెందుకనో.

ఓ ఇంటి ముందు ఆగింది పిన్ని.

అవతల ఇవతల వాటాల్లోంచి కొందరాడవాళ్ళు బైటకు వచ్చి మమ్మల్ని వింతగా చూస్తున్నారు.

'రాజ్యలక్ష్మి వుండేది ఈ ఇంట్లోనేనా?' అంది పిన్ని.

'రాజ్జలక్ష్మి ఎవరంటే ఎవరని' వాళ్ళలో వాళ్ళు ప్రశ్నించుకున్నారు.

'ఆవిడ పేరు రాజ్జలక్ష్మా. మేం లక్షిమనే అంటాం. కూసోండమ్మా వచ్చేత్తది' అని వసారాలో గోడవారగా వున్న మంచం వాల్చిందొకామె. నేను ఇబ్బందిగా ఆ మంచం మీద కూర్చుని చుట్టూ పరిశీలించి చూశాను.

రాజులీ ఇంట్లో వుంటుందంటె నమ్మశక్యం కావడం లేదు. ఈ జారిన చూరు క్రింద, ఈ నవిటి గోడల మధ్యన, ఇటువంటి మనుషుల పొరుగున, ఆ తుప్పు బట్టిన రేకు క్రింద తొట్టెలో వున్న నీళ్ళు వాడుకుంటూ, మనిషి నిలువుగా నిలబడితే కనబడే ఆ తడికల దొడ్లో స్నానం చేస్తూ, ఇలాంటి చోటనా రాజులుండేది. కాకపోతే బావుండును అనిపిస్తోంది.

వాళ్ళాయన ప్రసాదరావు. 'మా అమ్మాయికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు. ఇక్కడకు దగ్గరే జాలిపూడి మా వూరు' అంది పిన్ని.

'అట్టాగైతే ఈ ఇల్లు కాదండి. ఈ ఇంటో వున్న లక్షిమి పుట్టిల్లు ఇసాపట్నం. మీ వాళ్ళు ఆ పక్క గంగానమ్మ గుడి దాటాక శాటన్రు రోడ్డటు తిరిగి పదిళ్ళు దాటితే పదారు పోర్షన్ల ఇల్లుంటాది. అక్కడున్నారు' అంది పొరుగామె.

హమ్మయ్య ఈ ఇంట్లో మాత్రం లేరు కదాని హుషారుగా లేచాన్నేను. ఆడవాళ్ళు పుట్టిన ఊళ్ళను కూడా ఇంత పాపులర్ చేస్తారని నాకిన్నాళ్ళూ తెలియదు. ఎట్లాగైతేనేం ఆ పదహారు పోర్షన్ల ఇల్లు పట్టుకున్నాం. అక్కడ కూడా రాజ్యలక్ష్మి అంటె తెలియలేదు.

'అదేనే మూడో వాటాలోకి కొత్తగా వచ్చిన పల్లటావిడ. తెల్లబాబు పెళ్ళాం' అందో ముసలామె.

చామనచాయ కన్నా ఓ ఛాయ మెరుగుండే రాజులు నల్లటావిడా. నల్లరాతి విగ్రహంలా వుండే ప్రసాదరావు తెల్లబాబూనా. ఇదెలా సాధ్యం అని నేననుకునేటంతలో పిన్ని అంది 'ఈ ఇల్లు కూడా కాదేమో. వాళ్ళాయన నల్లటి నలుపు కదా' అని.

''అయన్నలు సేనండి. ఎప్పుడూ తెల్లటి ఇస్త్రీ బట్టలేసుకు తిరుగుతాడని తెల్లబాబంటాం' అన్నదామె.

వసారాలో ఓ కుట్టు మిషనుంది. ఓ పక్క మడతమంచం వాల్చి వుంది.

గుమ్మానికి తెరగా వేసిన పూవుల సిల్కు చీరను ఒత్తిగించుకుని పిన్ని లోపల కెళ్ళింది. ఏ క్షణాన్నయినా రాజులు బైటకు రావచ్చని ఊపిరి బిగబట్టి ఎదురుచూస్తున్నా. తెర కదిలింది. రాజులు కాదు.

> **భవ్య దీపావళి**
>
> విష్ణుచక్రపు కాంతులు వెల్లివిరియ
> సత్యసంతోష సందీప్తి సరసమాడ
> భవ్య దీపావళీ మహోపర్వకన్య
> కురుల లోపల దీపాలు తురుము
> కొనియె
>
> —''పండిత''
> గుత్తికొండ సీతారామయ్య.

చూడగానే రాజులు కూతురని తెలిసిపోయే ఆ పధ్నాలుగేళ్ళ అమ్మాయి. 'రండి లోపలకు' అంది. లోపల కెళ్ళాను. చిన్న గదైనా పొందిగ్గా వుంది. ఆ వెనక చిన్న వంట గది.

'మీ నాన్నిపుడేం చేస్తున్నాడే' అంది పిన్ని.

'ఏం చేస్తారు. చిన్న చిన్న పనులు చేయడానికి ఆయనకిష్టం వుండదు. పెద్ద ఉద్యోగాలాయనకు రావు. డబ్బు చూసుకుని ఏదైనా వ్యాపారం చేయాలని ఆలోచన అయిదారేళ్ళ నుంచి' అని నవ్వింది. ఆ నవ్వులో రాజులు కనబడింది నాకు.

బైట సన్నగా చినుకులు మొదలయ్యాయి. పిన్ని ఇంటి విషయాలేవో అడుగుతోంది. ఆ పాపకి పిన్ని బాగా పరిచయమున్నట్టే వుంది. కొత్త లేకుండా గడగడా చెబుతోంది. నేను గోడల మీద ఫోటోలు చూస్తూ కూర్చున్నా. 'రాజా లెక్కడి కెళ్ళింది' అన్నాను పిన్నితో

'మోతేవారి వీధిలో ఎవరింట్లోనో ఆయాగా




…ఈ కాలంలో మనకో
సొంత ఇల్లు కట్టుకోవడం,
దానికి కొద్దిపాటి హంగులు
అమర్చుకోవడం, అంటే
గగనకుసుమమని, అది
విజయవాడలాంటి మహా
నగరంలో అయితే ఇక
చెప్పనవసరం లేదనీ
అందరికీ తెలిసిందే_

కానీ......
అందులో నిజం లేదని -
నిరూపించే పథకం
ఒకటి ఉంది.
అదేమిటో చెప్తాను
వినండి.



విజయవాడ-గుంటూరు
తెనాలి పట్టణాల మధ్య
గుండెకాయలాంటి
కూడలిలో కనకదుర్గమ్మ
వారధికి నాలుగే నాలుగు
కిలోమీటర్ల దూరంలో
బైపాస్ రోడ్డు ప్రక్కనే
శాంతినగర్‌లో సిరిబిల్డ
ర్స వారు, రాఘువ ఎస్టేట్స్
కట్టబోతున్నారు. ఈపట్టణాల
రణగొణ ధ్వనులకు
దూరంగా, అది నిజంగా
శాంతినగరే సుమండీ-
అందులో 80 కి పైగా
ఇండిపెండెంట్ హౌసెస్
ఉంటాయి.



వుంటోందటరా' అంది పిన్ని లోస్వరంతో. పాప వంట గదిలో ఏమిటో చేస్తోంది. "ఆయూగావా?"

ఆ .. మరే .. ఆయూగావో లేకపోతే ... ఆ పైన పిన్ని మాట్లాడలేదు. నేనూ రెట్టించలేదు. ఇంతలో పొలికేళ్ళ కుర్రాడొచ్చాడు. ఆ బట్టలూ వాలకం చూసి ఏదో షెడ్డులో పనిచేస్తున్నాడని తెలిసింది.

'రాజులు పెద్ద కొడుకు శివ' అని చెప్పింది పిన్ని. ఆ అబ్బాయి సిగ్గుపడుతూ నమస్కారం చేశాడు. ఆ ఆయిలు మరకల బనీను, చొక్కా విప్పి గోడకున్న హేంగర్‌కు తగిలించి పెరట్లోకి వెళ్ళాడు. అతను స్నానం చేసి వచ్చేంతవరకూ పిన్ని రాజుల పిల్లల గురించి చెబుతూనే వుంది. నేను హేంగర్‌కు తగిలించి వున్న మురికి గుడ్డలనూ .. ఆ పక్కనే ఇస్త్రీ మడతలు నలగ కుండానే విప్పి తగిలించిన అతని తండ్రి తెల్ల బట్టలనూ చూస్తున్నా.

చిన్నాడు వేణు దెందులూరులో ఐ.టి.ఐ.లో చదువుతున్నాడు. రోజూ సైకిల్ మీద వెళ్ళొస్తాడు. తల్లీకొడుకులు సంపాదనతో ఇల్లు గడుస్తోంది అంది పిన్ని. శివ స్నానం చేసి వచ్చాడు. పాప అందరికీ టీ ఇచ్చింది.

'ఆ దొమ్మేటి వాళ్ళ సమ్మందమేమైంది శివా' అంది పిన్ని.

'ఎప్పుడో ఖాయమైందిగా' అన్నాడు శివ.

'పోనీలేరా. మీ పరిస్థితులిలా తారుమారైనా, ఎప్పుడో అన్న మాట మీద నిలబడి అంత ఆస్తితో పిల్లనిస్తున్నారంటే .. ఇంకా మంచితనం లోకంలో మిగిలిందనిపిస్తోంది' అంది పిన్ని.

'నాకు తెలుసు రాజులు తెలివైందే. డబ్బున్న వాళ్ళ సమ్మందం చెదరకుండా చూసుకుంది. ఆ పిల్ల తెచ్చేదాంతో వీళ్ళు మళ్ళీ పుంజుకుంటారు. అనుకున్నాను. 'పెళ్ళెప్పుడు?' అన్నాను శివతో.

'ఇప్పుడెక్కడ. తమ్ముడికేదైనా ఉద్యోగం రావాలి' అన్నాడు శివ.

'ఇంకా చదువే కాలేదు. ఇప్పుడే ఏం ఉద్యోగం?' అయోమయంగా అడిగాను.

'ఎప్పుడొస్తే అప్పుడే. పెళ్ళయితే మేం వేరే వుండాలని అమ్మ నిర్ణయం. ఎవరెన్ని చెప్పినా వినదు. అందుకని నేను పెళ్ళి వాయిదా వేశాను' అన్నాడు.

'ఇదేం చాదస్తం' అన్నాన్నేను విసుగ్గా.

'నా కోడలు తెచ్చేది దాని పిల్లల అభివృద్ధికే కాని, నా సంసార పోషణక్కాదు. మీ నాన్న ప్రయోగాలకు కాదు. మా తిప్పలు మమ్మల్ని పడనీ అంటుంది. ఎన్ని విధాల చెప్పినా వినదు' శివా స్వరంలో తల్లి చాదస్తం పట్ల చిరాకు వినబడుతోంది.

'అదేమిటి, శివ, పెంచిన పిల్లలకు తల్లిదండ్రుల బాగోగులతో నిమిత్తం వుండదా! మీ నాన్న మీద కోపమేమో. మరి మీ చెల్లెలి పెళ్ళి చేయాలి కదా?' అన్నాన్నేను.

'తాతయ్య ఇచ్చిన పొలం వుంది. ఆ పంట రావడంవలనే ఇలా వుండగలుగుతున్నాం. అది అమ్మి వ్యాపారం చేయాలని నాన్న కోరిక. అది చెల్లాయికి వుంచాలని అమ్మ అభిప్రాయం' అన్నాడు శివా.

'రాజులు నా కర్థమయీ అవనట్లుగా వుంది. పిల్లలకున్న అవకాశాలను కూడా మదుపు పెట్టడం ఆమె కిష్టం లేదు. ఆమె జీవితంలో తగిలిన ఎదురు దెబ్బని సహజంగా తీసుకొంది. జీవితాన్ని ప్రేమి స్తోంది. ఎంత స్థయిర్యం. ఒక ఆడ మనిషి కింత నిబ్బరమా!"

నాకక్కడ వుండాలనిపించడం లేదు. ఆ చిన్న ఇంట్లో నాకూపిరి తిరగడం లేదు. ఇన్నేళ్ళొచ్చి మళ్ళా రాజులు ముందు తలవంచుకు నిలబడాలని లేదు. 'పిన్నీ వెళ్దాం చీకటి పడింది' అని లేచాను.

'అదేమిటి? అమ్మ వచ్చేస్తుంది. అన్నపాటికి రావలసిందే' అన్నాడు శివ.

'లేదు, మరోసారొస్తా. విజయవాడ వెళ్ళాలి. ఆలస్యమవుతుంది' అని చటుక్కున లేచాను. పిల్ల లతో చెప్పి పిన్ని నాతో బయటకు వచ్చింది. వెనక నుంచి రాజులు నవ్వులు వినబడినట్టయి పరుగు పెడుతున్నట్టే ఆ వీథిలోంచి బయటపడ్డాను. అత్తయ్యను నాతో తీసుకెళ్ళాలి. ఇందులో మరే ప్రమేయం లేదు అని నిర్ణయించుకున్నాను.

పిన్ని దగ్గర గేట్ పాస్ వుంది. సరాసరి అత్తయ్య దగ్గరకే వెళ్లాను.

'అత్తయ్యా! డాక్టర్‌గారితో మాట్లాడి వస్తాను. నువ్వు నాతో వచ్చేద్దువుగాని' అన్నాను.

'ఇప్పుడొద్దులేరా. నా కెక్కడికీ రావాలని లేదురా. ఎవరో చెప్పారట రాజులిక్కడికి వచ్చింది. నువ్వు వస్తావని ఇప్పటివరకూ చూసి వెళ్ళింది. నన్ను వాళ్ళింట్లో వుండమంటోందిరా' అంది అత్తయ్య నన్ను నిదానించి చూస్తూ.

'అదేమిటి? నేనుండగా వాళ్ళింటి కెందుకు. వాళ్ళదసలే చిన్న ఇల్లు. వద్దు. కాదనకత్తయ్యా. నువ్వు నా దగ్గరే వుండాలి' అన్నాను పట్టుదలగా.

'ఇల్లు చిన్నదైతేనేంరా! మనసుండాలి కాని. దాన్నీ నీతోపాటే పెంచాను కదా. ఏదో మాట వినలేదని నాల్రోజులు కోపం. అంతే' అంది అత్తయ్య.

'సరే పోనీ వెళ్ళి పది రోజులుండు. తరువా తొచ్చి తీసుకెళ్తా' అన్నాన్నేను.

'నీకో విషయం చెప్పాలి' అంది అత్తయ్య నెమ్మదిగా.

ఆవిడంత నెమ్మదిగా మాట్లాడడం నాకు కొత్తగా వుంది. 'ఏమిటి?' అన్నాను.

'నా యావదాస్తీ రాజులు పేర వ్రాసేశాను' అంది.

'అయినాసరే, నువ్వు నాతో వుండాల్సిందే. నువ్వు రాకుండా ఇక్కణ్ణుంచి వెళ్ళను' అన్నా నేను మొండిగా. ఆవిడ నవ్వింది. నవ్వుతూ కన్నీళ్ళు తుడుచుకుంది. 'సరే సరి! పిచ్చి సన్నాసి' అంది.

నాకిపుడు సంతోషంగా వుంది, తృప్తిగా వుంది. ●